క్లుప్తంగా

విద్యార్థినిని అభినందించిన కలెక్టర్



ఖమ్మం సహకారనగర్: పాలేరులోని నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన బోనకల్ మండలం మోటమర్రికి చెందిన మోదుగు సాహిత్య సోమవారం కలెక్టర్ గౌతమ్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి కలెక్టర్‌ను కలవగా అభినందించిన ఆయన భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై కొండల్‌రావు

తల్లాడ: మండలంలోని నూతనకల్ గ్రామంలో సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను తల్లాడ ఎస్సై కొండల్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో కల్యాణపు వెంకటయ్య, వరికొల్లి రమేష్, ఎస్‌పీఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు సలీం సుందర్, వంశీ, నెల్లూరి అనీల్, ఉదయ్‌కిరణ్, తరుణ్ సాయి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



మహిళలకు నిత్యావసరాలు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యాసరాలను పంపిణీ చేశారు. వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సహకారంతో.. హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా వైరా ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిరుపేద మహిళలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సభ్యులు రాంబాబు, రాము, సంకా శ్రీనివాసరావు, రాంగోపాల్, నరసింహాచారి, మంగయ్య పాల్గొన్నారు.

జలగంను కలిసిన నాయకులు



జలగం వెంకట్రావును కలిసిన బీజేపీ నాయకులు

సత్తుపల్లి: మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు జలగం వెంకట్రావుని సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భార్కర్తి వీరంరాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, ఉపాధ్యక్షుడు భీమిరెడ్డి, బాలకృష్ణరెడ్డి, బీజేపీ వేంసూరు మండల అధ్యక్షుడు పర్స రాంబాబు, పాలకొల్లు శ్రీను, బొర్ర నరసింహారావు, అచంట నాగస్వామి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

సత్తుపల్లిటౌన్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ అధికారులు సూచించారు. సోమవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు క్షేత్రస్థాయి బోధనలో భాగంగా సత్తుపల్లి అగ్నిమాపక శాఖ కార్యాలయాన్ని విద్యార్థులు సందర్శించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారులు కృష్ణప్రసాద్, వెంటేశ్వరరావు, సిబ్బంది పైజుద్దీన్, నరేష్, వీరబాబు, గోపి పాల్గొన్నారు.

వైద్యం అందక వ్యక్తి మృతి

కల్లూరురూరల్: మండలంలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ మోదుగు శ్రీను(36) సరైన సమయంలో డబ్బులు అందక ఆస్పత్రిలో మృతి చెందాడు. మొదుగు శ్రీను ఇటీవల అనారోగ్యానికి గురై.. శనివారం కల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిశీలించిన వైద్యులు వెంటనే ఖమ్మం తీసుకెళ్లాలని సూచించారు. శ్రీను మెదడులో రక్తం గడ్డ కట్టిందని వైద్యానికి భారీగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. సమయానికి డబ్బులు అందక సోమవారం ఉదయం ప్రైవేట్ ఆస్పత్రిలో మృతిచెందాడు. మృతుడికి భార్య రత్నం, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

జరభద్రం..

ప్రమాదకరంగా మూలమలుపులు

- రహదారిపై కానరాని హెచ్చరిక బోర్డులు
- తరచుగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలు
- ఆందోళనలో వాహనచోదకులు
- పట్టించుకోని అధికారులు



వైరారూరల్: లక్ష్మీపురం వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



తల్లాడ: రామానుజవరం-కేశ్వాపురం గ్రామాల మధ్య మూలమలుపు

వైరారూరల్/తల్లాడ: మండలంలోని వివిధ గ్రామాల్లోకి వెళ్లే దారుల్లోని మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. గత కొన్నేళ్లుగా మూలమలుపులు ఉన్నప్పటికీ, సూచికలు లేకపోవడంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైరా మండలంలో..

మండలంలోని గండుగలపాడు, లక్ష్మీపురం, ముసలిమడగు, సిరిపురం, పుణ్యపురం, విప్పలమడక, గరికపాడు గ్రామాలతో పాటు అష్ణగుర్తి, గొల్లెనపాడు, ఖానాపురం, గన్నవరం, కొండకొడిమ గ్రామాలకు వెళ్లే మార్గాల్లో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. అదే విధంగా వైరా నుంచి స్టేజీపినపాకకు సుమారు మూడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఈ కొద్ది దూరంలో సుమారు ఐదు మూలమలుపులు కనబడని స్థితిలో ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ ప్రదేశాల్లో నిత్యం ప్రమాదాలు జరగుతుండడం, ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు ఏర్పడడం మామూలే. అంతేకాక ఇటువంటి మలుపుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కొకోల్లాలుగా ఉన్నాయి. పుణ్యపురం గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో అదే విధంగా గన్నవరం వద్ద ఒకేచోట రెండు మూలమలుపులు ప్రమాదకరంగా ఉంటుంది. రాత్రి వేళల్లో అయితే మూలమలుపుల వద్ద ఇరువైపుల నుంచి వస్తున్న వాహనాలు దగ్గరుకు వచ్చే వరకు కూడా కనబడని పరిస్థితి. మూలమలుపులు ఉన్న చోట్ల స్టిక్కరింగ్ బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది. కాగా అటువంటివి మండలంలో ఎక్కడ కనిపించకపోవడం విచారకరం.

తల్లాడ మండలంలో..

తల్లాడ నుంచి గొల్లగూడెం, గొల్లగూడెం నుంచి మంగాపురం, మంగాపురం నుంచి పినపాక, పినపాక నుంచి వెంకటాపురం, మిట్టపల్లి నుంచి పినపాక, కేశ్వాపురంనుంచి పినపాక, రామానుజవరం-పినపాక, లక్ష్మీపురం-రామానుజవరం, మద్దునూరు-కుర్నవల్లి, కుర్నవల్లి-కలకొడిమ, బస్వాపురం-కలకొడిమ, బిల్లుపాడు-రామచంద్రాపురం, కొత్తవెంకటగిరి-బిల్లుపాడు, బిల్లుపాడు-అన్నారుగూడెం, గోపాలపేట-నరసింహారావుపేట, బాలపేట-మల్లవరం ఆర్‌అండ్‌బీ రోడ్లలో పలు చోట్ల మూల మలుపులు ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారులను నిర్మించినప్పుడు మూలు మలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. సిగ్నల్స్ కూడా ఏర్పాటు చేయలేదు. గతంలో పలు చోట్ల మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా సంబందిత శాఖాదికారులు జోక్యం చేసుకొని మూల మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..



మండలంలోని ఆయా గ్రామాలు వెళ్లే మార్గాలలో ఉన్న మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇటువంటి ప్రదేశాల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ ఎక్కడ సూచిక బోర్డులు లేకుండా పోవడం విచారకరం. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– ఐనాల కనకరత్నం, సిరిపురం

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..



రెబ్బవరం నుండి ఖానాపురం, గన్నవరం గ్రామాలకు వెళ్లే మార్గమధ్యలో ఉన్న సూచిక బోర్డులు అత్యంత ప్రమాదకకరంగా ఉన్నాయి. ఇటువంటి మలుపుల వద్ద సంబంధిత శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచికబోర్డులు, స్టిక్కరింగ్‌లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

– తూము సుధాకర్, రెబ్బవరం

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



సత్తుపల్లిటౌన్: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి



కారేపల్లి: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై రాజారాం

సత్తుపల్లిటౌన్/కారేపల్లి: వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి, కారేపల్లి ఎస్సై ఎస్.రాజారాం తెలిపారు. సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఇన్‌గేట్ సమీపంలో.. బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, కారేపల్లి బస్టాండ్ సెంటర్లో సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఎండల తీవ్రత పెరిగిందని, ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన దాతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు రామ్ కుమార్, బాలస్వామి, ఆనంద్, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, గుంషావలి, రవి, జీవన్, బాజి, నాగయ్య, సద్గురు ఫౌండేషన్ సభ్యులు మైలవరపు సాయిభరత్, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వర్లు, చౌడవరపు రమేష్, ఓరుగంటి రాజు, చిరునోముల రామారావు, ఎర్ర చక్రపాణి, తురక నారాయణ, చిరునోముల మధుబాబు, కంచి రమేష్‌నాయుడు, పేర్ని వెంకటేశ్వర్లు, లావణ్య, మాధవీలత, కవిత, మంజులాబూబ్, గిరి, పూజారి మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

కేజీ సిరిపురంలో..

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురంలో చలివేంద్రాన్ని షేక్.లతీఫ్ సోమవారం ప్రారంభించారు. ఆయన ఆ గ్రామంలో పంక్చర్ దుకాణంతో పాటుగా ఆటో నడుపుతుంటాడు. ఆయన గత కొన్నేళ్లుగా గర్భిణులను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు, పది పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులను ఉచితంగా తీసుకెళ్తూ.. తన మంచి మనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా లతీఫ్‌ను స్థానికులు అభినందించారు.

పాఠశాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పెనుబల్లి: మండలంలోని ఉప్పలచెలక కేజీబీవీ పాఠశాలలో సోమవారం ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు ప్రారంభించారు. చెరుకూరి రామ సూర్యనారాయణ, రాధాలు ఇచ్చిన విరాళంతో ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అదే విధంగా కస్తూర్బా పాఠశాలలో చదువు పూర్తిచేసుకొని నర్సింగ్ చేసేందుకు వెళ్తున్న తల్లిదండ్రులు లేని ఐదుగురు విద్యార్థినులకు రూ.30 వేలు విలువ చేసే దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెరుకూరి రామ సూర్యనారాయణ, రాధా, గంగా, బెల్లం శ్రీను, నర్సింహారావులకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీజీఎఫ్ ట్రస్టు చైర్మన్ ఆళ్ల రంగారావు, ట్రస్టు మెంబర్స్ శ్రీను, నర్సింహారావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, భద్రకాళి, పాఠశాల ఎస్‌ఓ సీహెచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి



పాఠశాలకు నోష్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసిన ఫర్నీచర్

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయికి చేరాలని హైదరాబాద్ నోష్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి వీరవెంకట సత్యనారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలకు నోష్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.1.84 లక్షల విలువ చేసే ఫర్నీచర్‌ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యాప్రగతిని సాధించాలన్నారు. ప్రతి ఒక్కరుకూడా విద్యార్థులకు చేయూతను అందించాన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ చౌడం కృష్ణవేణి, హెచ్‌ఎం బీరవల్లి మాధవీదేవి, ఉపాధ్యాయులు సింహాద్రి, రమేష్, తిప్పారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కొమ్మినేని కృష్ణ, అలవాల వీరభద్రం, నాగేందర్, గోపాల్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: రానున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాత్రి సత్తుపల్లి, వేంసూరు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేసి 50వేల మెజార్టీ ఓట్లు వచ్చేందుకు పాటు పడాలన్నారు. కార్యకర్తల అనుమతి లేకుండా కొత్తవారిని చేర్చుకోమని స్పష్టం చేశారు. జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అడుగు జాడల్లో ముందుకు వెళ్తామన్నారు. పార్టీకోసం కష్టపడి పని చేసేవారికి పదవులు వస్తాయన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవం సాధించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివ, వేణు, గాదె చెన్నారావు, అట్లూరి సత్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, చల్లగుండ్ల నరసింహారావు, కూసంపూడి నరసింహారావు, తోట సుజలరాణి, అలవాల కరుణాకర్, చల్లూరి వెంకటేశ్వరరావు, గంగరాజు, పింగళి సామేలు, కుమారి, సరోజిని, కృష్ణకుమారి, భాష, రఫి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కల్లూరు: 2024–25 విద్యా సంవత్సరానికి ప్రకటించిన నవోదయ పాఠశాల పరీక్షా ఫలితాల్లో కల్లూరు పట్టణానికి చెందిన బాలాజీ హైస్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ వలసాల బాలాజీ పేర్కొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులను ఎంఈఓ దామోదర ప్రసాద్, కరస్పాండెంట్ వలసాల బాలాజీ, హెచ్‌ఎం కొదమసింహం నరేంద్ర కుమార్, సత్తిరెడ్డి, ఖమ్మంపాటి స్వరూపా, శిరీష, సీహెచ్ కిరణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి



జీఎం షాలెం రాజును సన్మానిస్తున్న ఉద్యోగులు

సత్తుపల్లి: గత ఆర్థిక సంవత్సరం కొత్తగూడెం ఏరియాలో లక్ష్యాన్ని మించి ఉత్పత్తి చేశామని ఈ ఆర్థిక సంవత్సరంలో 720 లక్షల బొగ్గు ఉత్పత్తి పాటుపడాలని సింగరేణి కొత్తగూడెం జీఎం షాలెంరాజు అన్నారు. కొత్తగూడెం ఏరియా రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించిన సందర్భంగా కిష్టారం ఓసీ ఉద్యోగులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎంవీ నరసింహారావు, ఉన్నతాధికారులు దుర్గప్రసాద్, రామకృష్ణ, సుమలత, రవీంద్ర, రమేష్, ప్రహలద్, ఉపేందర్, శ్రీనివాస్, శేషాద్రి పాల్గొన్నారు.

గ్రామ కంఠం చెరువులను కాపాడాలి



డీఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తల్లాడ: మండలంలో గ్రామ కంఠం చెరువులు.. ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దర్మసోత్ దశరథ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తల్లాడ నీటి పారుదల శాఖా సబ్‌డివిజన్ డీఈ శ్రీనివాసరావుకు లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనలో 2016–17 సంవత్సరంలో రెవెన్యూ వసూల్ దార్ల సహకారంతో కొందరు ప్రబుద్దులు నీటికుంటలు, చెరువులు ఆక్రమించుకొని.. తెలంగాణ పట్టాదారు పాసు పుస్తకాలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్‌హెచ్‌పీఎస్ నాయకులు రవినాయక్, నందు నాయక్, శ్రీను పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ శ్రీనివాస్

తల్లాడ: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రముఖ విద్యావేత్త, కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ పుట్టా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కుర్నవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో సోమవారం హెచ్‌ఎం ఝాన్సీరాణి అధ్యక్షతన జరిగిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల విద్యానంతరం విద్యార్థులు ఆసక్తి గల కోర్సుల్లో చేరాలని, ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, కృష్ణార్జున్‌రావు, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఫ్యాక్టరీతో రైతులకు ఉపయోగం



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు

వేంసూరు: కల్లూరుగూడెంలో నిర్మించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయిల్‌పామ్ సాగు రైతులు అన్నారు. సోమవారం మర్లపాడులో జరిగిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడారు. కల్లూరుగూడెం ఉన్న 42 ఎకరాల ప్రభుత్వ భూమి ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనువైయ్యిందన్నారు. దీంతో చుట్టు పక్కల మండలాల్లో సాగు చేస్తున్న 20వేల ఎకరాల రైతులకు లబ్ధి చేకురుతుందన్నారు. నిర్మాణం చేపట్టకపోతే గోద్రేజ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మిస్తారని.. దీంతో రైతులకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. కొందరు తమ స్వార్థంకోసం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఎంఏ రాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బండి గురునాధరెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, గడిపర్తి శ్రీనివాసరావు, రాచూరి గంగరాజు, పుచ్చాకాయల సోమిరెడ్డి, కాసరి చంద్రశేఖర్ రెడ్డి, మేడా వెంకటేశ్వరరావు, కలపాల శేఖర్, మందపాటి మహేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి



మాట్లాడుతున్న బెజవాడ రవిబాబు

మధిర: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రాజబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మధిర మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. కార్మికులు ఎండనక, వాననక వ్యర్థాలను తొలగిస్తూ అనారోగ్యం పాలవుతున్నా.. ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. కార్మిలుల అరకొర వేతనాలతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేనాలు ఇవ్వాలని, వారి సేఫ్టీ విషయమై రక్షణ పరికారాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చటారి నాగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, కుమార్, ఎండ్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, మారతమ్మ, నాగమ్మ, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కల్లూరురూరల్: మండలంలోని కొర్లగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించగా.. దీనిని కొర్లగూడెం స్వర్ణ భారతి గ్రామ సమాఖ్య సభ్యులు నిర్వహించచున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాసంగి ఏ–గ్రేడ్ ధాన్యం ధర రూ.2203, కామన్ గ్రేడ్ రకం రూ.2183 చొప్పున రైతులకు చెల్లించడం జరుగుతుంన్నారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకట రామారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కొర్లగూడెం సీఈఓ కృష్ణారావు, ఏఈఓ అనూష, సీసీ ఫాతిమా, స్వర్ణ భారతి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పానుగంటి రమాదేవి, కోశాధికారి కృష్ణకుమారి, గ్రామ దీపిక కోటేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణ ప్రక్రియ పూర్తికావస్తుంది. ఈ నెల 26న ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్న సందర్భంగా అర్చకుడు కొత్తూరి రాజేశ్వరశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి లగ్నపత్రిక రాసి ముహూర్తం ఖరారు చేశారు. మహిళలు పసుపు కొమ్ములు కొట్టి ప్రతిష్ఠా కార్యక్రమం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు గోగినేని సూర్యనారాయణ, దూదిగం పకీరయ్య, మల్లెల లక్ష్మణరావు, మగినం వీరభద్రం, జానకి శివ, మొట్టు శ్రీను, దూదిగం బసవయ్య, పసుపులేటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నియామకం



నర్సింహారావు

ఎర్రుపాలెం: బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడిగా రేమిడి చర్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నూతక్కి నరసింహారావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడు గలోత్ సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత పార్టీ మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న ముక్కపాటి శ్రీనివాసరావు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ఆమోదించారు. నూతనంగా నియామకమైన అధ్యక్షుడు ఇప్పటికే పార్టీ కిసాన్ ఖేత్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ.. పార్టీ విధానాలకు తాను లోబడి పనిచేస్తానని, పార్టీ అభివద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు.

గుంతలు పూడ్చివేత



గుంతలను పూడ్చివేస్తున్న దృశ్యం

కారేపల్లి: కారేపల్లి మెయిన్‌రోడ్డులోని అంబేడ్కర్ సెంటర్‌లో ఇటీవల భగీరథ వాటర్ పైపులైన్లు పగిలి నీరంతా రోడ్డుపై వృథాగా పోయింది. దీంతో పంచాయతీ అధికారులు రోడ్డును పగలగొట్టి పైపులకు మరమ్మతులు చేశారు. ఈ క్రమంలో రోడ్డుపై గుంతలు ఏర్పడగా.. వాహనదారులు రాకపోకల సమయంలో ఇబ్బందులకు గురయ్యారు. స్పందించిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు కంకర, సిమెంట్ మిక్సింగ్ మిషన్‌తో గుంతలను పూడ్చివేశారు. ఈ పనులను కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మేదరి టోనీవీరప్రతాప్ పర్యవేక్షించారు.

సేవాసదనంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న స్వర్ణలత

మధిర: మధిర పట్టణంలోని మానసిక వికలాంగుల సేవాసదనంలో సోమవారం దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఇల్లెందుకు చెందిన కొత్తూరు రామారావు, శ్రీలత దంపతుల కుమార్తె లక్ష్మి ఆకర్ష జ్ఞాపకార్థం అన్నదానం చేసినట్లు సేవాసదనం నిర్వాహకురాలు స్వర్ణలత తెలిపారు. లక్ష్మి ఆకర్ష ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ప్రార్థించారు.

గొల్లపూడి వృద్ధాశ్రమంలో..

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బొజ్జ మురళీకృష్ణ వర్ధంతి వేడుకలను పురస్కరించుకోని సోమవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బొజ్జ ధనలక్ష్మి, శివకృష్ణ, లయన్స్‌క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేందర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు, గంజినబోయిన రామకృష్ణ, తాటికొండ రాము, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

పెరిగిన ఉపాధి కూలీల వేతనం

కొణిజర్ల: ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలకు రోజువారీ కూలీ రూ.300కు పెంచినట్లు ఎంపీడీఓ ఏ.రోజారాణి తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వేసవి తీవ్రత దృష్ట్యా వివిధ రాష్ట్రాల్లో కూలీలకు ఇచ్చే వేతనాలను పెంచడం జరిగిందన్నారు. మండలంలో ప్రస్తుతం ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, భవిష్యత్‌లో కూలీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

రాజకీయ విలువలు దిగజారిపోయాయి..



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్

కొణిజర్ల: ప్రస్తుత రాజకీయాల్లో విలువలు లేకుండా పోయాయని ఎవరు ఎప్పుడు ఏ పార్టీ కండువా కప్పుకుంటారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. సోమవారం తనికెళ్ల ప్రథమ సర్పంచ్ సీపీఐ సీనియర్ నాయకుడు యాసా వెంకటలాలయ్య 34వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని వెంకటలాలయ్య స్మారకస్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టులకు గెలుపు ఓటములతో పని లేదని, ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేస్తారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు యర్రా బాబు, యాసా వెంకటేశ్వరరావు, గడల సీతారామయ్య, దొండపాటి రమేష్, తోట రామాంజనేయులు, కొణపర్తి విష్ణుమూర్తి, అన్నారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.